# పేదల వైద్యమే శిరోధార్యం..!





- పల్నాడు నుంచి క్యాన్సర్ భూతాన్ని తరిమికొడదాం..!
- ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి..

**జనసముద్రం న్యూస్ కారంపూడి(బ్యూరో) జూన్16.**

పేదల వైద్యమే శిరోధార్యంగా భావించి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఆదివారం కారంపూడి పట్టణంలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఉన్నం హాస్పిటల్స్ పిడుగురాళ్ల, ఆర్క హాస్పిటల్ గుంటూరు వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరంలో ఎంపీ లావు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని, మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ లావు మాట్లాడుతూ.. సమాజం నుంచి క్యాన్సర్ భూతాన్ని తరిమికొట్టేందుకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర బడ్జెట్ లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించారని ఆయన వివరించారు. తిరుపతి బర్డ్ హాస్పిటల్ వారి సహకారంతో పల్నాడులోని అన్ని మండల కేంద్రాల్లో ఉచిత ఆర్థో క్యాంపులను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆరోగ్యకరమైన సమాజం కోసం, అహర్నిశలు పాటుపడతామని భరోసా ఇచ్చారు. ఉన్న హాస్పటల్,ఆర్కా హాస్పటల్ సేవలు ప్రసంశనీయమన్నారు.

**ఆయుష్మాన్ భవ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..!**

అన్నీ వర్గాల పాలిట వరంగా నిలిచిన కేంద్ర ప్రభుత్వ పథకం ఆయుష్మాన్ భవ పథకాన్ని ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని ఎంపీ లావు కోరారు. పథకం వినియోగానికి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది అయిన ఏఎన్ఎంలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. పేదల ఆరోగ్యం కోసం ఆదివారం సైతం లీవ్ తీసుకోకుండా పని చేయడం వృతి పట్ల ఆరోగ్య సిబ్బంది చిత్తశుద్ధి కనపడుతోందని కారంపూడి మండల వైద్యఆరోగ్య సిబ్బందిని కొనియాడారు. అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వారి ప్రాణాలను కాపాడేందుకు నగదు రహిత వైద్యం ఆయుష్మాన్ భవ పథకంతోనే సాధ్యపడుతోందని ఎంపీ పేర్కొన్నారు.

**ఆరోగ్యమే మహాభాగ్యం..అధికారులు అప్రమత్తంగా ఉండాలి..!**

ఆరోగ్యం ఒక సంపద.., అది ఉంటేనే మహాభాగ్యమని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. వెనకబడ్డ పల్నాడు ప్రాంతంలో పేదలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందిచుటకు కార్పొరేట్ హాస్పటల్స్ సైతం ముందుకు రావాలని ఆయన కోరారు. సీజనల్ అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామీణ స్థాయిలోనే అధికారులు వాటిని అరికట్టాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరాన్నిఏర్పాటు చేసిన నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు.

ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, ఉన్నం,ఆర్కా హాస్పటల్స్ యాజమాన్యం, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి: చల్లా వంశీచంద్ రెడ్డి

**వెల్దండ,జూన్,16(జనసముద్రం న్యూస్)**

రాబోయేస్థానికసంస్థలఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ గ్రామాలలో గెలుపే లక్ష్యంగా కలిసి కట్టుగా పనిచేసి గెలుపొందాలని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు,మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి రెడ్డి ఆదివారం ఆయన నివాసంలో సుధీర్ఘంగా కాంగ్రెస్ పార్టీ క్రియాశీల పాత్ర పోషితున్నా నాయకులతో సమావేశమైన సందర్భంగా ఆయన తెలిపారు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్నప్రజాప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలను గ్రామీణ ప్రాంతాలలో ప్రజల్లోకి తీసుకెళ్ళి కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి కృషి దిశగా ప్రతి ఒక్కరూ పనిచేసి సత్ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేసే నిఖార్సైన ఏ కార్యకర్తను వదులుకోకుండా ప్రభుత్వంలో, పార్టీలలో సముచిత స్థానం దక్కుతుందని ఆయన దిశానిర్దేశం చేశారు.

రాబోయే ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా బూత్ స్థాయి నుండి మండల స్థాయిలో హోదాలను మించి కార్యకర్తగా భావించి ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆయన సూచించారు.

కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన



జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నేతృత్వంలో గ్రామ,గ్రామాన ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.

మండలంలో రాజకీయ పరిస్థితులు,ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆయన అరా తీశారు.

ప్రతిపక్ష బీఆర్ఎస్,బిజెపి పార్టీలు అనాలోచిత,విష ప్రచారంచేస్తూకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై విషం కక్కుతున్న విధానాలను ప్రజా వేదికలో,ప్రజల్లోతిప్పికొట్టాలని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ముదిగొండ రమేష్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్ర శ్రీను ముదిరాజ్,మండల యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు

# గణపతి విగ్రహాలు తయారు కేంద్రంలో విద్యుత్ షాక్







**( జనసముద్రం న్యూస్ ఉమ్మడి కరీంనగర్ స్టాఫ్ రిపోర్టర్ )**

జగిత్యాల జిల్లా కోరుట్ల లో విద్యుత్ షాక్ ప్రమాదంలో గాయపడిన వారికి పరామర్శ మృతి చెందిన మృత దేహాలను సందర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు,.మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.

కోరుట్ల పట్టణ మెట్పల్లి రోడ్డులో గల బాలాజీ వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో ఆదివారం విద్యుత్ ప్రమాదం సంభవించింది భారీ వినాయక విగ్రహాలను ఒక చోటి నుండి మరో చోటికి తరలిస్తుండగా 33 కెవి విద్యుత్ వైర్లు తాగడంతో ప్రమాదం సంభవించింది ఇట్టి ప్రమాదంలో 9 మంది గాయపడగా వారిని హుటా హుటిన కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అందులో నలుగురి పరిస్థితి విషమంగా ఉండడంతో జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా ఇద్దరు మృతి చెందారు , మరో ఇద్దరి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఇట్టి మృతదేహాలను గాయపడిన వారిని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి మృతదేహాలను సందర్శించి అనంతరం గాయపడిన వారిని పరామర్శించారు , మృతుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం ద్వారా ప్రకటించారు.

# సీనియర్ న్యాయవాది వివి రామారావు మృతి బాధాకరం

## -బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**జనసముద్రం న్యూస్ దేవరకొండ. జూన్.15**

దేవరకొండ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది వివి రామారావు మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం హైదరాబాద్ లోని నాగోల్ లో రామారావు మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరంకుటుంబసభ్యులకు ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....

రామారావు గారి అకాల మరణం తీరని లోటు అని ఆయన అన్నారు. రామారావు మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.రామారావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు. ఆయన వెంట



బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణా రెడ్డి, నాయిని సుదీర్ రెడ్డి, మారం రవీందర్ రెడ్డి,పలువురు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# మద్దిరెవుల సచివాలయం నందు యోగాంధ్రా కార్యక్రమం



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 15**

లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిలేవుల గ్రామం ఇడిగి పల్లి నందు ఉన్న సచివాలయంలో శనివారం ఉదయం 7.30గంటల నుంచి 8.30 గంటల వరకు యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రజిని రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయాన్నే యోగా చేయడం వలన మానసిక ఆనందంతో పాటు శారీరిక దారుఢ్యం ఏర్పడుతుందని ఆరోగ్యంగా ఉండొచ్చని వ్యాధులు రాకుండా చూసుకోవచ్చని ఒకవేళ వ్యాధులు ఉన్న యోగా చేయడం వలన నియంత్రణలో ఉంచుకోవచ్చని తెలియజేశారు అందువలన ప్రతి ఒక్కరూ యోగ చేయడం అలవాటు చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది రజనీష్ రెడ్డి,సిరి బాబు, లావణ్య, నందిని, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు,అంగన్వాడి టీచర్లు నాగవేణి, లక్ష్మీదేవి, పవన్ కుమారి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

